

వైవీయూలో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు మూడో సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఎంఎ, ఎంకామ్, ఎంఎస్‌సి, ఎంబిఎ, ఎంపిఇడి, ఎంసిఎ, బిఎఫ్ఎ విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఆర్ట్స్ బ్లాక్, సైన్స్, గురుకుల బ్లాక్‌లలో పరీక్షలు రాశారు. పరీక్షలను విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్స్ రఘునాథ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యాలయ పరీక్ష నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షల కేంద్రాలను తనిఖీ చేశారు. తొలిరోజు నాన్ కోర్ పరీక్షకు 700 మంది విద్యార్థులు హాజరయ్యారు. బుధవారం నుంచి 900 మంది పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి వెల్లడించారు.

అంగన్వాడీల పోరాట ఫలితమే విజయం

మహిళల ఉసురు ఊరికే పోదు
అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

గతంలో ఎన్నడూ లేని విధంగా 42 రోజులపాటు శాంతి యుతంగా, మొక్కవోని ధైర్యంతో పోరాడి పాక్షిక విజయం సాధించిన అంగన్వాడీలకు అభినందనలు తెలియజేస్తున్నామని, అడుగడుగునా ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేస్తూ రాచరిక పాలనకు పరాకాష్టగా మారిన జగన్మోహన్ రెడ్డి పాలనకు 2024 ఎన్నికలు స్వస్తి చెప్పనున్నాయని అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల నాయకులు చంద్ర, రామ మోహన్, సత్తార్, డాక్టర్ శ్రీనివాసులు, అవ్వారు మల్లికార్జున, గురప్ప, బాబు బాయ్, కృష్ణ, సుబ్రహ్మణ్యం, ఎం. వి. సుబ్బారెడ్డి, జి. వేణుగోపాల్, బాదుల్లా అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి రాగానే పక్క రాష్ట్రాల కంటే అధికంగా జీతభత్యాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పిస్తానని నమ్మబలికి అధికారాన్ని చేపట్టి ఐదు సంవత్సరాలైనా అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. 42 రోజులుగా జీతాలు పెంచాలని, అర్హతల ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని, గ్రాడ్యుటి, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ సెంటర్స్ మెయిన్ సెంటర్స్‌గా మార్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మొక్క వోని ధైర్యంతో ఆందోళన సాగిస్తున్న అంగన్వాడీల సమ్మెను భగ్నం చేసేందుకు జగన్ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగల గొట్టి, సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీల పై ఉసిగొలిపి, సిడిపిఒలు, సూపర్‌వైజర్ల ద్వారా బెదిరిం పులకు దిగినా వెనుతిరగకుండా ఉద్యమించారన్నారు. రాష్ట్రంలో 80,000 మందికి టర్మినేషన్ ఆర్డర్స్ జారీ జెసి, కొత్త నియామకాలకు నోటిఫికేషన్లు, విధులకు హాజరయ్యే వారికి ప్రమోషన్లు వంటి దుశ్చర్యలకు పాల్పడిన రాచరికపు ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో ఎక్కడ ఉన్నారని విమర్శించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్‌కు పడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్, పల్లవోలు రమణ, డిహెచ్‌పిఎస్ మునయ్య, నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పి. భాస్కర్, దస్తగిరిరెడ్డి, యానాదయ్య, చెన్నారెడ్డి, ఎఐవైఎఫ్ సంజీవ్, ఎఐఎస్ఎఫ్ శివశంకర్, చంద్ర, తేజ, పకీరప్ప పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** అంగన్వాడీల పోరాట ఫలితమే విజయం సాధించిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి, ప్రభుత్వానికి తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లాకార్యదర్శి శీనువాసులు మండల నాయకులు బొజ్జా చిన్నయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సెక్టార్ లీడర్లు మేరీ, వినోద, రమాదేవి, రేణుక, లక్ష్మీదేవి, అంజనాదేవి, శ్రీదేవి, లావణ్య, అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **చాపాడు :** తమ డిమాండ్ల పరిష్కారం పై ప్రభుత్వం పలు హామీలు ఇవ్వడం పట్ల అంగన్వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆందోళన విరమించి విధుల్లో చేరుతున్నట్లు తెలిపారు. తమ ఆందోళనకు మద్దతు ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియుసి, సిఐటియు నాయకులు చెన్నమ్మ, భారతి, ధనలక్ష్మి, లక్ష్మీదేవి, రిజ్వానా, లక్ష్మీదేవి, రాధా, శోభ, శ్రీరాములు, షరీఫ్, పీరయ్య, జహంగీర్ పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** 42 రోజుల గా ప్రాణ త్యాగాలకు సైతం వెనకాడకుండా వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన అంగన్వాడీలకు సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి, అలేఖ్య, కులాయమ్మా, విద్యార్థి,యువజన బాధ్యుడు వినయ్ కుమార్ పాల్గొన్నారు.



చాపాడులో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న అంగన్వాడీలు



పోరుమామిళ్లలో సంబరాలు చేసుకుంటున్న అంగన్వాడీలు



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

పారదర్శక ఎన్నికలకు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. రానున్న సాధారణ ఎన్నికలు -2024 పురస్కరించుకుని మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో జెసి గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య ప్రవీణ్ చంద్, ఎఎస్‌పి తుషార్ డుడి, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌తో కలిసి రిటర్నింగ్ అధికారులు, ఇఆర్ఒలు, నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిశీలన మొదలుకొని పోలింగ్ ప్రక్రియ ముగిసి ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు కీలక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క సెక్టోరల్ అధికారి తమకు అప్పగించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో విధులను తు. చ తప్పకుండా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. సెక్టోరల్ అధికారులు చేయవలసిన విధులు నార్మల్, క్రిటికల్, వల్నరబిలిటి, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే తమకు రిపోర్టు పంపాలని చెప్పారు. తమకు అప్పగించిన అన్ని పోలింగ్ కేంద్రాలను ముందుగానే సందర్శించి ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, ఫర్నిచర్, వీల్ చైర్స్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, అప్రోచ్ రోడ్లు, వెబ్ క్యాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్, ఇంటర్నెట్,సెల్ నెట్వర్క్ సిగ్నల్ సౌకర్యాలు ఉన్నాయా లేవా అని పరిశీలించి రిపోర్టును తమకు అందజేయాలని సూచించారు. 80 సంవత్సరాల పైబడిన వారికి ఇంటి వద్దనే ఓటు వేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందిని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. డిస్ట్రిభూషన్ సెంటర్ నుంచి పోలింగ్ స్టేషన్‌కు ఎంత సమయం పడుతుంది, రోడ్లు ఎలా ఉన్నాయి, బస్సులు ఎన్నికావాలి, బిఎల్ఒల సమాచారంపై అవగాహన కల్గివుండాలి. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు ఎదురైనా వాటిని తక్షణమే పరిష్కరించాలి. కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశం, సిపిఒ వెంకటరావు, నోడల్ అధికారులు, డిఎస్‌పిలు, సెక్టార్ పోలీసు అధికారులు, తహశీల్దార్లు, సెక్టరోల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ సునీత

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప

విద్యార్థులు చదువుతోపాటు కెరీర్ గైడెన్స్ పై అవగాహన పెంపొందించుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలుస్తారని యోగివేమన విశ్వవిద్యాలయం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సునీత అన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో మంగళవారం కడప నగరంలోని ప్రభుత్వ ఐటిఐలో 'వ్యక్తిత్వ వికాస, కెరీర్ గైడెన్స్' పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీని మంచి కోసం వినియోగించుకుంటే సగం విజయం దక్కినట్టే అని తెలిపారు. స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత త్వరగా స్థిరపడాలనుకునే విద్యార్థులు సానుకూల దృక్పథంతో, ఓర్పు సహనంతో వారికి తగ్గ జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ఎంచుకొని భవిష్యతు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు. యువతకు ఇటువంటి అవగాహనా కార్యక్రమాల వలన ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 210 విద్యార్థులతో పాటు ఐటిఐ అసిస్టెంట్ డైరెక్టర్ రత్న రాజు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

సాహితీ దిగ్గజాలు 'వావిలికొలను', 'రాళ్లపల్లి'

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆధునిక కాలంలో సాహిత్యసేవ కోసం జీవితాంతం కృషి చేసి రాయలసీమ సాహితీ దిగ్గజాలు వావిలికొలను సుబ్బారావు, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సి.కె.సంపత్ కుమార్ పఠన మందిరంలో మంగళవారం ఉదయం ప్రసిద్ధ సాహితీవేత్తలు వావిలికొలను సుబ్బారావు 161వ జయంతిని, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ 131వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా వావిలికొలను సుబ్బారావు, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, పాఠకులు కుమార్, మనోహర్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



రాళ్లపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి- కడప అర్బన్

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలు సాధించవచ్చని, విద్యార్థి దశ నుంచే శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలని హరూన్ గ్రూప్ అధినేత అహ్మద్ బాషా అన్నారు, మంగళవారం నగరపాలక బాలుర ఉర్దూ ఉన్నత పాఠశాల కడపలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఇడిఎం) ఉచితంగా మైనార్టీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పుష్పలత మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు మెటీరి యల్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులకు ప్రయివేట్‌గా ఎక్కడ కూడా ఉర్దూ మీడియం మెటీరియల్ అందుబాటు లేదన్నారు. కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇలియాస్ బాషా, ఖాజా పీర్, పి.డి సాజీద్, ఆయుబ్, ఖాదర్ బాషా, ఎఫ్.ఎం కరీముల్లా ఖాదర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, షాబుద్దీన్, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు హైదర్ వలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో అన్నదానం

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని రిమ్స్ రోడ్డులో ఉన్న పారిశ్రామికవాడలో అన్నదాన కార్యక్రమాన్ని టైలర్ ఈశ్వర్, స్థానికుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానికులు రేణుకారెడ్డి, లక్ష్మయ్య, కొండయ్య, కృష్ణ, బాబు, కొండ సుబ్బయ్య, చుట్టుపక్కల ఉన్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దాతలు



మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్

'వైఎస్ఆర్ ఆసరా' మహిళలకు బాసట : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైఎస్ఆర్ ఆసరా' లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలిచిందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుంచి 4వ విడత 'వైఎస్సార్ ఆసరా' పథకం ఆర్థిక సాయం మొత్తాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ల్యాప్ టాప్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, రాష్ట్ర పిఆర్అండ్ ఆర్డీ సలహాదారు నాగార్జున రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జెల వెంకట లక్ష్మీ హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. 4వ విడత 'వైఎస్ఆర్ ఆసరా' పథకం ద్వారా జిల్లాలోని 7,97,950 స్వయం సహాయక సంఘాలకు చెందిన 78,90,154 మంది మహిళలకు మంజూరైన రూ.6394.83 కోట్ల మెగా చెక్కును కలెక్టర్ అతిథులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. 'వైఎస్ఆర్ ఆసరా' ద్వారా అందించే ఆర్థిక సాయం స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ఈ సాయం పొదుపు సంఘాల మహిళల జీవనోపాధికి బాటలు వేసి వారి ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మెప్మా, డిఆర్‌డిఎ పీడీలు సురేష్ రెడ్డి, ఆనంద్ నాయక్, జిఎస్ డబ్ల్యు ఎస్ జిల్లా ఇన్‌ఛార్జి వెంకట సుబ్బయ్య, సంబందిత శాఖల అధికారులు, మహిళా సంఘాల లబ్దిదారులు హాజరయ్యారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి- కడప

అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసి వారికి నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా మంగళవారం అందజేశారు. సందర్భంగా ఆయన ఐసిడిఎస్ ప్రాజెక్టు కడప-1 కు సంబంధించి అర్బన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన ఇద్దరు కార్యకర్తలు, 8 మంది అంగన్వాడీ సహాయకురాలకు నియామక పత్రాలను అందజేయడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. ఆయా అంగన్వాడి కేంద్రాలలో సక్రమంగా పని చేసుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రామకృష్ణారెడ్డి, చల్లా రాజశేఖర్, నాగ మల్లారెడ్డి, లక్ష్మయ్య, మధు సూదన్ రెడ్డి, నాయకులు తోట కృష్ణ, అహమ్మద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉర్దూ విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్రంలో ఉర్దూ మీడియం విద్యా సంస్థల పరిరక్షణకు, అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ , ఆంధ్రప్రదేశ్ (రూట ఏపి) డైరీని తన కార్యాలయంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్ సాహెబ్ , రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మాను పాలి టెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ముఖ్‌సిత్ ఖాన్, డైరీ కమిటీ కో - చైర్మన్ సయ్యద్ సీరాజుద్దీన్, రూట రాష్ట్ర నాయకులు సత్తార్ ఫైజీ, ముహమ్మద్ అయ్యూబ్, అఫ్జల్ బాషా, ఫకృద్దీన్ , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముహమ్మద్ ఇర్షాద్ , జాకీర్, మాజీ కార్పొరేటర్ జమాల్ వలీ, జుబేర్, నగర శాఖ కార్యదర్శి హిఫాజతుల్లా, అర్షద్, అధ్యాపకులు సికిందర్, ఖాజ మైనుద్దీన్ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవ్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసిపి ప్రభుత్వానికి ఇక పుట్టగతులు ఉండవని కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాధవి హెచ్చరించారు. నగరంలోని 7వ డివిజన్‌లో మంగళవారం టిడిపి, జనసేన నాయకులు కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టి, ఆ పార్టీ నేతలు సహజ వనరులను దోచుకుని ఆర్థికంగా ఎదిగారన్నారు. మద్యపానం పూర్తిగా నిషేధం చేస్తామన్న జగన్, నేడు అదే మద్యపానాన్ని చిత్ర విచిత్రమైన పేర్లతో, ధరలను అమాంతం పెంచేసి విక్రయిస్తున్నారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో మహిళలే జగన్ కు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, టిడిపి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, వరప్రసాద్, రామాంజి, పార్వతి, కిరణ్, శివ, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న టిడిపి నాయకులు

నేతాజీ ఆశయాలతో
యువత 'ఉక్కు' కోసం ఉద్యమించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్/కడప

స్వాతంత్ర్య సమరయోధుడు, మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనలో కడప ఉక్కు కోసం యువత ఉద్యమి ంచాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయ కులు తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి.సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సగిలి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది చెరగని ముద్ర అన్నారు. యువతకు ఆదర్శమూర్తి అన్నారు.నాడు యువతకు స్వాతంత్ర్య పోరాటంలో నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని ఉవ్వెత్తున ఉత్తేజాన్ని ఇచ్చి పోరాటాలలో యువతను భాగస్వామ్యం చేశాడు అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు షేక్. షాకీర్, డి.ఎం.ఓబులేసు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అధ్యక్షతన, పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పిం చారు. కార్యక్ర మంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామలాదేవి, జిల్లా సెక్రెటరీ పి. నాగరాణి, బీసీ చైర్మన్ కుల్లయప్ప, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, మైనార్టీ నాయ కులు అబ్దుల్ , హ్యూమన్ రైట్స్ జిల్లా జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ప్రసన్న, డబ్బు చంద్ర, రఫీక్, అఖిల్, ఆనంద్ పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో..** దేశ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంకాల నాగరాజు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఉత్సవం పరాక్రమ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ పిఒ లు శివరామకృష్ణ, డాక్టర్ లీలా వర్ధిని, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, చరిత్ర అధ్యాపకురాలు శ శివ పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.



నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

బిల్డింగ్ ఒకరికి..బిల్లు మరొకరికి

లబోదిబో అంటున్న లబ్ధిదారుడు
చోద్యం చూస్తున్న హౌసింగ్ అధికారులు

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

అధికారుల తప్పి దాల వల్ల లబ్ధిదారులు నష్టపో తున్నారు. దీంతో ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో తిరిగి అధి.కారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. వివరాలు.. మండలంలోని నాగలకుంట్ల గ్రామానికి చెందిన బొజ్జ బాలకొండయ్య తండ్రి చిన్న జెల్లెన్నకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేసింది. విచిత్రమేమిటంటే ఇంటి నిర్మాణం కోసం నాలుగు విడతలుగా రూ. లక్షా పది వేలు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి జమ అయింది. బిల్డింగ్ ఒకరికి మంజూరై, బిల్లు మరొకరికి మంజూరు కావడంపై బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. 'వెరొకరికి జమ అయిన డబ్బులు ఇప్పించండి' అంటూ అధికారుల చుట్టూ తిరిగుతూ మొరపెట్టుకుంటున్నాడు. అయినా వారు పట్టించుకోవడం లేదని లబ్ధిదారుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తనకు బిల్లుఉ మంజూరు చేయకుండా ప్రభుత్వ ఉద్యోగి ఖాతాలో జమ చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నాడు. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా నాలుగు బిల్లులు ఏ విధంగా మంజూరు చేస్తారన్నారని వాపోతున్నాడు. తాను పేదవాడిని, కూలీపని చేసుకుని జీవనం సాగిస్తున్నాను. అప్పు చేసి ఇంటిని నిర్మించుకున్నాను. అధికారులు నాలుగు విడతలుగా ఏ విధంగా జమ చేస్తారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరారు.



బిల్లుల డబ్బులు ఇప్పించాలని వేడుకుంటున్న బాధితుడు



విజేతలకు కారు తాళాలు అందజేస్తున్న అతిథులు

లక్కీ బంపర్ డ్రాలో ఇద్దరికి కార్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

సంక్రాంతి పండుగ నుంచి షాపింగ్ మాల్‌లో దుస్తులు కొనుగోలు చేసిన సుధాకర్‌బాబు, జి. వెంకటశివారెడ్డికి లక్కీ బంపర్ డ్రా ద్వారా కడప ఆర్‌డిఒ వి. మధుసూదన్‌రావు, తహశీల్దార్ శివరాంరెడ్డి ద్వారా కార్లను బహూకరించారు. వారితోపాటు మాల్ మేనేజర్ కృష్ణారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి -పోరుమామిళ్ల

పేద విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయడం ఆనందదాయకంగా ఉందని టేకూరుపేట పంచాయతీ సర్పంచ్ , సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టేకూరుపేట జడ్‌పిహైస్కూల్‌లో ఉచిత ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు చేస్తున్నటువంటి కృషి చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటరమణ, టీచర్ సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబ్ అందజేస్తున్న సర్పంచ్


క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

నేడు, రేపు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను బుధవారం నిర్వహిస్తున్నట్లు మైదుకూరు ఎంపిడిఒ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి తెలిపారు. మైదుకూరు నియోజకవర్గ స్థాయి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పురుషుల క్రీడా పోటీలు కడపరోడ్డులోని మేధా డిఫెన్స్ అకాడమీ గ్రౌండ్‌లో, మహిళల క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధ, గురువారాల్లో రెండు రోజులపాటు పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడాకారులు తమకు సూచించిన సమయానికి హాజరుకావాలని వారు సూచించారు.

క్రీడాకారులకు ఎమ్మెల్యే కిట్ల పంపిణీ

మైదుకూరు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి క్రీడా సామగ్రి అందజేశారు. క్రీడల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో రాణించాలని వారు కోరారు.

అవసరమైన మందులు ఇవ్వాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల


సిబ్బందికి సూచనలిస్తున్న డిఎంహెచ్‌ఒ నాగరాజు

ప్రజలకు అవసరమైన మందులు ఇవ్వాలని డిఎం హెచ్ఒ నాగరాజు వైద్య సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని పెద్ద పాడు గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భాగ్యలక్ష్మి, ఇఒపిఆర్‌డి రంతుల్లయ్య, ఎర్రగుంట్ల పిహెచ్‌సి వైద్యులు జ్యోత్స్న, ప్రియాంక, ప్రత్యేక వైద్యులు మహేష్, శ్రీవిద్య, సూపర్వైజర్ ఓబులేసు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

చాపాడు : జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి డిఒ శ్రీధర్ నాయుడు కోరారు. మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని రకాల జబ్బులకు చికిత్స అందుతుందన్నారు. ముఖ్యంగా కంటి పరీక్షలు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్, కంటి వైద్యులు రఘురామిరెడ్డి, ఈఓపిఆర్‌డి రాధాకృష్ణవేణి, ఉప ఎంపిపి నర్సిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, వైసిపి నాయకులు రమణయ్య, పంచాయతీ కార్యదర్శి రాణి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

క్రైం కార్నర్

గేదెను తప్పించబోయి బావిలో పడిన ఆటో

ప్రజాశక్తి - వల్లూరు

కడప-తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు మండల పరిధిలోని తోళ్లగంగనపల్లె వద్ద మంగళవారం ఆటో అదుపుతప్పి బావిలో పడింది. వల్లూరు నుండి కడపకు వెళ్తున్న ఆటో తోళ్లగంగనపల్లె వద్ద ఎదురుగా వస్తున్న గేదెను తప్పించబోయి రహదారి పక్కనే ఉన్న బావిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవరుతోపాటు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

50 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - వేంపల్లె

అక్రమంగా తరలిస్తున్న 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చాంద్‌బాషా తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్‌ఇబి సర్కిల్‌లో బోగోది లక్ష్మిరెడ్డి అనే వ్యక్తి తిరుగుతుండగా అనుమానంతో తనిఖీ చేయగా మద్యం బాటిళు బయటపడ్డాయన్నారు. వీటిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, తిరుపాల్ నాయక్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

తుపాకీతో బెదిరింపుపై కేసు నమోదు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

తనపై కొందరు తుపాకీతో బెదిరించారని మండలంలోని బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన కృష్ణార్జునరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్ఐ రోషన్ తెలిపారు. కృష్ణార్జునరెడ్డిపై బిదనంచెర్ల పొలాల్లో కొంతమంది వ్యక్తులు తుపాకీతో చంపుతామని బెదిరించి, తమ తోటలోని గెట్లను ధ్వంసం చేసినట్లు ఫిర్యాదు చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లాభాల బాటలో కూరగాయల సాగు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కుందూ, కెసి కాలువ, బోరు బావుల నీటి ఆధారంతో రబీ సీజన్‌లో సాగుచేసిన బెండ, కాకర, చిక్కుడు పంటలతో లాభాలు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని సీతారామపురం, చాపాడు, నరహరిపురం, పల్లవోలు, జక్కిగారి కొట్టాల గ్రామాల పరిధిలో బీర, వంకాయ, కాకర, బెండ, దొండ వంటి పంటలను రైతులు అధికంగా సాగు చేపట్టారు. ఎకరాకు కోతకు రెండు టన్నుల వరకు దిగుబడి వస్తుందని, మూడు నాలుగు రోజులకు ఒకసారి దిగుబడి వస్తుందని సూచిస్తున్నారు. కిలో రూ.30 ప్రకారం హైదరాబాదు, నెల్లూరు, తిరుపతి వంటి ప్రాంతాలకు ఎగుమతులు చేపడుతున్నారు. వ్యాపారులే పంటపొలాల వద్దకు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. రైతులే పంటను తరలిస్తే మరో రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. కూరగాయలు ఎకర సాగుకు రూ.50వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ఆ తర్వాత ఎరువులు, పురుగుమందుల వాడకం బట్టి మరింత ఖర్చులు అవకాశం ఉందని సూచిస్తున్నారు. పది రోజులుగా ఎండ దెబ్బకు పంట ఎండుతోందని రైతులు పేర్కొంటున్నారు. కర్రలపైన బీర, కాకర సాగు చేపట్టడం వలన కాయలు పొడవుగా ఏర్పడి మంచి దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. సీతారామపురం గ్రామ పరిధిలో అధికంగా 40 ఎకరాలు మండల పరిధిలో వివిధ గ్రామాల్లో 60 ఎకరాల్లో కూరగాయల పంటలు సాగు చేపట్టారు. అట్టపెట్టెలలో బీరకాయ, కాకర, వంకాయలను పేర్చి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. వరి, పసుపు వంటి పంటల స్థానంలో కూరగాయలు సాగు చేపట్టడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.


చాపాడు వద్ద సాగులో బెండ పంట

నేతాజీ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు


నేతాజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

నేతాజీ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తి పరాయణుడని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నేతాజీ జయంతి కార్యక్రమంలో తులసిరెడ్డి పాల్గొన్నారు. నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి-నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పిన పోరాట యోధుడు నేతాజీ అన్నారు. నాడు నేతాజీ స్వరాజ్యం కోసం పోరాటం చేశాడని తెలిపారు. ఆంగ్లేయుల పాలన కంటే అమానుషంగా మోడీ, జగన్ ప్రభుత్వాలు పాలన కొనసాగుతున్నట్లు ఎద్దేవా చేశారు. అంగన్వాడీ మహిళల మీద వైసిపి ప్రభుత్వ దాడి అమానుషం, అమానవీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రాజా, బాలం సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, మాస్, వినయ్, రామకృష్ణ, బద్రి, రాఘవయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

'అక్రమ కేసులు బనాయించడం అన్యాయం'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం వైసిపి నేతలకు అలవాటుగా మారిందని టిడిపి అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, పట్టణ అధ్యక్షుడు జెబీవుల్లా తెలిపారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో దస్తగిరి విలేకరులతో మాట్లాడుతూ తనకు డబ్బులు ఇవ్వవలసిన వారితో మాట పెరిగి, స్టేషన్ వెళ్లగా అక్కడ వాదోపవాదాల నేపథ్యంలో ఎమ్మెల్యే తన అధికారం ఉపయోగించుకుని ఆదివారం కిడ్నాప్ కేసులో తనను, తన కొడుకును చేర్చారన్నారు. రాత్రి 2 గంటల వరకు ఒకటికి 4 సార్లు కేసు మార్చిమార్చి రాయించారన్నారు. అక్రమంగా తమను అరెస్టు చేశారని తెలిపారు. బెయిల్ మంజూరైందన్నారు. జెబీవుల్లా మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పరిస్థితులు ముందెన్నడూలేని విధంగా దిగజారి పోయాయన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు హయాంలో ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. అబద్దాల పోటీల్లో రాష్ట్రస్థాయిలోనే ఎమ్మెల్యే రాచమల్లు ఫస్ట్ అని విమర్శించారు. నియోజకవర్గంలో జూదం, ఇసుక, క్రికెట్ బెట్టింగ్, మట్కాలో పురోగతి చెందిందన్నారు. వైసిపి అరాచకాలు, దుర్మార్గాలు చూసి మళ్లీ రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తమకు అన్యాయం జరిగింది కాబట్టే మాట్లాడుతున్నామన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం వైసిపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు దస్తగిరి

లోపాలు మీలో పెట్టుకొని షర్మిలను విమర్శించడం అన్యాయం : కాంగ్రెస్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జగన్ పాలనలోని లోపాలను విస్మరించి పిసిసి అధ్యక్షురాలు షర్మిలను విమర్శించడం ఎమ్మెల్యే రాచమల్లుకు తగదని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్‌అహ్మద్ అన్నారు. స్థానిక కల్యాణమండంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తండ్రి మృతదేహాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణకు ఆరాటపడింది జగన్ కాదా అని ప్రశ్నించారు. సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్లలో ఉంటేనే మంచి పాలన అనిపించుకుంటుందని షర్మిల అన్నట్లు కనిపించలేదాన్నారు. ఆర్‌బికెలు, సమగ్ర రెత్తు ప్రయోగశాలలతోనే అభివృద్ధి జరగదని వీటితో పాటు సాగునీటి ద్వారా పంటలు పండాలన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నారు.


మాట్లాడుతున్న నజీర్ అహ్మద్

జాబ్‌మేళాలో 34 మంది ఎంపిక

ప్రజాశక్తి - చాపాడు

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో ఉద్యోగాలకు 34 మంది ఎంపికయ్యారు. మైదుకూరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ జాబ్‌మేళాలో అతిథిగా కళాశాల కరస్పాండెంట్ దుగ్గిరెడ్డి ఓబులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెల మొదటి శుక్రవారం, మూడవ మంగళవారం రోజుల్లో జిల్లాలో ఏదోక నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు 96 మంది నిరుద్యోగులు హాజరుకాగా.. ముత్తూట్ ఫైనాన్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, ఎయిల్ డిక్షన్ కంపెనీలు 34 మందిని ఎంపిక చేశాయి. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్‌రెడ్డి, యువత పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని నాలుగవ కౌన్సిల్ వారులో మంగళవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డులోని ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పిటిసి బాలయ్య, వార్డు ఇన్‌ఛార్జి చంద్రఓబుల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కోర్టుకు హాజరైన బండ్ల గణేష్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సినీ నిర్మాత బండ్ల గణేష్ మంగళవారం ప్రొద్దుటూరు కోర్టుకు హాజరయ్యారు. ప్రొద్దుటూరుకు చెందిన సినీ ఫైనాన్సియర్స్ పలువురి దగ్గర అప్పులు తీర్చలేక చెక్‌బౌన్స్ కేసులో గణేష్ నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో పలు దఫాలు కోర్టుకు ఆయన హాజరయ్యారు. దాదాపు 20మంది వద్ద రూ.కోట్లల్లో అప్పు తీర్చాల్సి ఉందని సమాచారం. ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మీడియాతో మాట్లాడేందుకు విముఖత వ్యక్తం చేశారు.

చేతి రాతపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

జాతీయ చేతిరాత దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ చేతిరాత నిపుణురాలు రేఖ విద్యార్థులకు చేతిరాత వల్ల కలిగే ప్రయోజనాలను, మెలకువలను వివరించారు. రాబోయే కాలం జరిగే పరీక్షల్లో సరైన సమాధానం రాసిననూ చేతిరాత స్పష్టంగా లేకపోతే మార్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతిరోజూ చేతిరాతలో సాధన చేస్తే ఉత్తమ మార్కులు సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతిరాతలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవిచే బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, నేస్తం సేవా సంస్థ కోగటం కొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, పద్మావతి, రమాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


టిడిపిలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

వైసిపి పాలనలో రైతులకు అన్యాయం

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కత్తులూరు గ్రామంలో మల్లిరెడ్డి వెంకట బయపురెడ్డి ఆధ్వర్యంలో అయిదు కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. వీరికి రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరినవారిలో బసిరెడ్డిగారి వీరభైరవరెడ్డి, నాగసుబ్బయ్య, పాములూరు శంకర్‌రెడ్డి, మిట్టపల్లె రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు పాత బీమా పథకాన్ని అమలు చేస్తామన్నారు. పంటలకు ముళ్ల కంచె వేసే పథకం అమలు చేస్తామన్నారు. పులివెందులలో టిడిపికి అనుకూల పరిస్థితులు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కత్తులూరుకు చెందిన రామగంగిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, తెలంగాణ వలి, జబిబుల్లా, డక్కా రమేష్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


వల్లూరు : కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజావక్తి - కడప అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ వి. ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గాప్రసాద్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం లో, అల్ సిఫా మానసిక వికలాంగుల సేవా సంస్థ లో కేక్ కట్ చేసి అల్పాహారం విందును ఏర్పాటు చేశారు. మదరసాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, మామిళ్ళ శివ, జింక శ్రీనివాసులు, మురళీమోహన్ రెడ్డి, నాసర్ అలీ, పాలకొండ మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మహిళ నాయకురాలు స్వర్ణలత, మీనాక్షి, అమరావతి, శ్రీదేవి, దేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వల్లూరు :** మండల కేంద్రంలోని కడప – తాడిపత్రి జాతీయ రహదారి వద్ద ఉన్న టిడిపి కార్యాలయంలో మంగళవారం మండల టిడిపి యువ నాయకుడు పుత్త లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి కేక్ కట్‌చేసి నారా లోకేష్‌కు జన్మదిన వేడుకలు తెలిపారు. అనంతరం వల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గడికోట సుధాకర్ రెడ్డి , తాడి గోట్ల రాఘవరెడ్డి, సాయి నరసింహారెడ్డి, రామ సుబ్బారెడ్డి , నాగేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, చిట్టిబాబు, మదనమోహన్ రెడ్డి, వెంకట సుబ్బరాయుడు, సర్దార్ హుస్సేన్, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, గంగవరం శేఖర్‌రెడ్డి, శివారెడ్డి, దాసరి రాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** స్థానిక టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంపిణీ చేశారు. టిడిపినేత డివి సుబ్బారెడ్డి ఆసుపత్రిలో మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి కేక్ కట్ చేసి రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, గొటూరు నాగభూషణం, పాపిరెడ్డి, పూల అల్లాబకష్, ఎస్వీ రమణ, ఆర్‌వి రమేష్, పసుపులేటి వీరభద్ర, ఇలియాస్, గోగుల మల్లికార్జున, మహబూబ్ షరీఫ్, మడక శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, వెంకటయ్య, యాసిన్, రాహుల్, శివయ్య, రమణ, నాగేష్, వరప్రసాద్, బాబా గౌస్, సుబ్బారావు, కత్తులూరు మల్లికార్జున, పివి రమణ, కొండయ్య, రాజన్న పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంచి మనసున్న నాయకుడని మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లాక్ టవర్‌తో ప్రొద్దుటూరుకు ఒరిగేదేమీలేదు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : శివాలయం కూడలిలో క్లాక్ టవర్ నిర్మిస్తామని రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారని, దీనివల్ల ఒరిగేదేమీలేదని రాయల సీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్లాక్ టవర్ వల్ల ప్రొద్దుటూరు ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో చెప్పాలన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ గానీ, ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే ధర్నా చౌక్‌గానీ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రొద్దుటూరులో పలుమార్లు ప్రజా ప్రతినిధులు ఇదే స్థలంలో ధర్నాలు, సభలు ఏర్పాటు చేశారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు జరిగాయన్నారు. క్లాక్ టవర్ ఏర్పాటు వల్ల ప్రొద్దుటూరు ప్రజలకు, వ్యాపారులకుగానీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

కులాల మధ్య చిచ్చుపెట్టడం ప్రవీణ్‌కు తగదు

- మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా మొహిద్దీన్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఎప్పుడో జరిగి, మరచిపోయిన సంఘటనలను పదేపదే పాత్రికేయుల సమావేశంలో గుర్తు చేయడం, మనసులను గాయపరచడం, కులాల మధ్య చిచ్చు పెట్టాలనుకోవడం టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి తగదని మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా మొహిద్దీన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రవీణ్‌రెడ్డి మాటల్లో అహంకారం తప్ప నిజాయితీ లేదన్నారు.

మద్యం షాపుల విషయంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఘర్షణపడి రోడ్లెక్కడం ప్రజలకు తెలిసిందే అన్నారు. ఎమ్మెల్యే తన సేవాగుణంతో సామాన్యులకు కూడా అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎప్పుడూ ప్రజాపోరాటాలు చేయని ప్రవీణ్ హుందాతనంతో రాజకీయాలు చేసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

పులివెందుల రూరల్ : పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల 4వ సంవత్సర ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ సేవ పథకంలో భాగంగా ఈనెల 17 నుండి 23వ తేదీ వరకు లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. చివరి రోజు మంగళవారం గ్రామంలో యోగా శిబిరం నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ సురేంద్రనాథ్, ప్రత్యేక అతిథిగా ఎంఇఒ నారాయణరెడ్డి, గౌరవ అతిథులుగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రమణయ్య హాజరయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ ఎంఎస్ బేగ్ అధ్యకత వహించి మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేసినందుకు వాలంటీర్లు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. చారు. డాక్టర్ నివేదిత మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, యోగా గురువు నాగరాజు, కార్యక్రమ అధికారులు నజ్మా, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, కుమారి పావన దీప్తి, ఎన్‌వి సుబ్బారెడ్డి, కె సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.